మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి:జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



పజావాణి ఫిర్యాదులను స్వీకరించిన కలెక్టర్



**గద్వాల ప్రతినిధి డిసెంబర్ 11 ప్రభాతవార్త:** ప్రజా ఫిర్యాధులను పెండింగు ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశం హాలు నందు ఏర్పాటు చేసిన ప్రజావాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు 45 ఫిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణికి సంబంధించిన భూ సమస్యలపై 30, ఆసరా పెన్షన్లు 3. ఇరిగేషన్ 3, విద్యా 3, వైద్యశాఖలకు ఇతర సమస్యలకు సంబంధించి 6 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై ఫిర్యాదులను పరిశీలించారు. సంబంధిత మండల తాహసిల్దార్లతో మాట్లాడి ఆన్‌లైన్ రికార్డు చెక్ చేసి, ఫీల్డ్ వెరిఫికెషన్ పూర్తి చేసి రిపోర్టు పంపించాలని ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఫిర్యాదు దారులకు హామి ఇచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు అపూర్వ చౌహాన్, రెవెన్యూ కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు, ఎస్‌డిసి సుబ్రహ్మణ్యం, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అన్ని పెండింగ్ పనులను పూర్తి చేయాలి..

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్



ప్రజావాణి ఫిర్యాదులను
స్వీకరించిన కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్

**వనపర్తి ,డిసెంబర్ 11,ప్రభాతవార్త :** శాఖల వారీగా తమ శాఖల పరిధిలో ఉన్న అ న్ని పెండింగ్ పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు.తెలంగాణ ఎన్నికల నిర్వహణ త ర్వాత సోమవారం ఉదయం ప్రజావాణి హాల్లో అదనపు కలెక్టర్ ఎస్ తిరుపతి రావు తో కలిసి ప్రజావాణి ఫిర్యాదులను కలెక్టర్ స్వీకరించా రు.ఈ సందర్భంగా జిల్లా అధికారులతో మా ట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో ఎన్నికల ను సజావుగా నిర్వహించడంలో కృషి చేసిన అ ధికారులందరని శుభాకాంక్షలు తెలిపారు.ఎన్నిక లు పూర్తి అయ్యాయని తిరిగిన పంచాయతీరాజ్, పార్లమెంట్ ఎన్నికలు వచ్చేవరకు ఆయా శాఖాల్లో పెండింగ్‌లో ఉన్న పనులన్నీ పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా ప్రజావాణి దరఖాస్తులు ఏమైనా రిజిస్టరు పెట్టెల్సిన వాటి పై సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు.శాఖాపరమైన పనుల్లో పునరంకితం కావాలని అదేసమయంలో పని నైపుణ్యత పెంచుకునే ప్రయత్నం చేయాలని తెలియజేశారు.ఈ రోజు ప్రజావాణిలో మొత్తం (10) ఫిర్యాదులు వచ్చాయి.అదనపు కలెక్టర్ ఎస్ తిరుపతి రావు,జిల్లా అధికారులు ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేడు ముక్కంటికి 33333 దీపార్చన..

### ముస్తాబైన శ్రీ ఉమామహేశ్వరాలయం



కార్తీక దీపోత్సవానికి
ముస్తాబైన శ్రీ ఉమామహేశ్వరాలయం

**నారాయణపేట ప్రతినిధి, డిసెంబరు 11 ప్రభాతవార్త :** కార్తీక అమావాస్య సందర్భంగా మక్తల్ పట్ట ణంలోని ఆజాద్‌నగర్‌లో వెలసిన శ్రీ ఉమా మహేశ్వరాలయంలో ఈనెల 12న అమావాస్య సందర్భంగా ముక్కంటికి 33333 దీపార్చన కార్యక్రమం జరగనుంది. కార్తీక దీపోత్సవం కో సం ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తా బైంది. ఆలయ కమిటి సభ్యులు కార్తీకమాసాన్ని పురస్కరించుకుని గత 30 రోజులుగా ప్రతి రోజు సాయంత్రం ఆలయంలో కార్తీక దీపోత్స వం వేడుకలు వైభవంగా నిర్వహించారు. నేడు అమావాస్య సందర్భంగా ముక్కంటికి 33333 కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. కార్తీక అమావాస్య దీపోత్స వాన్ని పురస్కరించుకుని 12న మంగళవారం తెల్లవారుజామున 4 గం.లకు స్వామివారికి మహా రుద్రాభిషేకం నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు సిద్దరామయ్యస్వామి ఆలయ కమిటి సభ్యులు సి.వి. ఆంజనేయులు, బి.ఆం జనేయులు సూర్య, బి. శ్రీనివాసులు, పోలపల్లి అనంతకుమార్ తెలిపారు. సాయంత్రం 6 గం.లకు ఆలయం వద్ద నిర్వహించనున్న కార్తీక దీపోత్సవం వేడుకలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్తీక దీపం వెలిగించి దేవుని కృపకు పాత్రులు కావాల్సిందిగా వారు విజ్ఞప్తి చేశారు. కార్తీక దీపోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొంటారని అదేవిధంగా వక్తగా దేవి ఉపాసకులు గౌరయ్య పాల్గొని ధార్మిక ఉపన్యాసం ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. ఈవేడుకలో భక్తులు పాల్గొని కార్తీక దీపోత్సవాన్ని విజయవంతం చేయాలని వారు కోరా రు. భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించి వెళ్లాలని వారు కోరారు.



## చలి బాబోయ్ చలి..!

- తీవ్రంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు
- సాయంత్రం నుంచే వీస్తున్న చలిగాలులు
- ఉదయం 10గంటలు దాటిన తగ్గని చలి తీవ్రత
- ఈనెల 20వరకు ఇదే పరిస్థితి..
- వృద్ధులు, చిన్నపిల్లలపై జాగ్రత్తలు అవసరమంటున్న వైద్యులు



**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 11, ప్రభాతవార్త:** చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్నది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదు అవుతున్నాయి. మిగ్‌జాం తుఫాన్ ఎఫెక్ట్ ప్రభావంతో సాయంత్రం కాగానే చలిగాలులు వీస్తుండడంతో శ్వాసకోస వ్యాధిగ్రస్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 10గంటలు దాటినా చలి తీవ్రత తగ్గడం లేదు. దీంతో జనాలు ఆందోళన చెందుతున్నారు. అయితే చిన్నపిల్లలు, వృద్ధుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

**మిగ్‌జాం తుఫాన్ ఎఫెక్ట్..**

మిగ్‌జాం తుఫాన్ తీవ్రత ఉమ్మడి పాలమూరు జిల్లాపై పడింది. దీంతో ప్రజలు గజగజ వణుకుతున్నారు. మూడు నాలుగు రోజులుగా చలిగాలులు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. పలుచోట్ల చిరుజల్లులు కూడా కురుస్తుండ డంతో బయటకు రావాలంటేనే బెంబేలెత్తిపోతున్నారు. తుఫాన్ ఎఫెక్ట్ కారణంగా రెండు రోజులు కిందట చిరుజల్లులు కురిసి న సంగతి తెలిసిందే. అయితే అప్పటి నుంచి చలితీవ్రత పెరి గిందని చెప్పవచ్చు. మధ్యాహ్నం వరకు ఎండ తీవ్రత కూడా బాగా పెరగడమే కాకుండా సాయంత్రానికి చలి గాలులు వీస్తుం డడంతో వాతావరణ మార్పుల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు.

**మరింత పెరగనున్న తీవ్రత..**

మరో నాలుగైదు రోజులు చలి తీవ్రత అవకాశం ఉన్నట్లు వాతా వరణ శాఖ తెలిపింది. ఈక్రమంలో ఉష్ణోగ్రతలు మరింత పడి పోయే ప్రమాదం ఉందని, మంచు, పొగమంచు కారణంగా కొన్ని చోట్ల 10డిగ్రీల సెల్సియస్ టెంపరేచర్ నమోదు అయ్యే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. మరో వారం పది రోజులు చలితీవ్రత తగ్గే అవకాశం లేదని హైదరాబాద్ వాతావరణ సంచాలకులు డా.నాగరత్న ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 20వరకు చలిగాలులు ఇలాగే వీస్తాయని ప్రకటించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 13డిగ్రీలకు పడిపోయాయి. అయితే ఆదివారం రాష్ట్రంలోనే అత్యధికంగా సిర్పూర్ ప్రాంతంలో 5.9డిగ్రీల సెల్సియస్‌గా నమోదు కావడం గమనార్హం.

**పిల్లలు..వృద్ధులు..**

పిల్లలు వృద్ధుల విషయంలో తప్పనిసరి జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. చలి తీవ్రత కారణంగా చిన్నపిల్లలు జులుబుతోపాటు శ్వాస సంబంధ ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని పిల్లలను వెచ్చగా ఉంచాలని సూచిస్తున్నారు. చెవులకు గాలి వెళ్లకుండా చూసుకోవాలని, సాధ్యమైనంతవరకు ఉదయం, సాయంత్రం సమయంలో బయటకు వెళ్లనివ్వొద్దని చెబుతున్నారు. తప్పనిసరి వెళ్లాల్సి వస్తే తల నుంచి కాళ్ల దాకా పిల్లలపై గాలి ప్రభావం పడకుండా ఉలన్ దుస్తులు వేయాలంటున్నారు. ముఖ్యంగా శ్వాసకోస సంబంధ వ్యాధులతో ఇబ్బంది పడుతున్న వారు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు చాలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**ఉలన్ దుస్తులకు పెరిగిన గిరాకీ..**

చలిగాలుల తీవ్రత పెరగడంతో జనాలు ఉలన్ దుస్తులవైపు పరుగులు తీస్తున్నారు. స్వెటర్లు, జర్కిన్లపై కొనుగోలుపై ఆసక్తి చూపుతున్నారు. మహబూబ్‌నగర్, జడ్చర్లలో ఏర్పాటు చేసిన ఉలన్ దుస్తుల దుకాణాలు కిటకిటలాడుతున్నాయి. స్వెటర్లు, జర్కిన్లు, ఉలన్లు, రగ్గులు, చేతి గ్లౌజులు, శాలువాలు,మంకీ క్యాప్‌లు, చెవులకు గాలి వెళ్లకుండా ప్రత్యేకంగా తయారు చేసిన దుస్తులను కొనుగోలు చేస్తున్నారు. దుస్తుల నాణ్యతను బట్టి వివిధ రకాలు ధరల్లో అందుబాటులో ఉన్నాయి. రూ.200నుంచి రూ.1500 ఆ పై ధరల్లో స్వెటర్లు అందుబాటులో ఉన్నాయి.

**సోమవారం నమోదైన ఉష్ణోగ్రతల వివరాలు**

| జిల్లా | కనిష్ఠ | గరిష్ఠం |
|---|---|---|
| మహబూబ్‌నగర్ | 13.0 | 33.0 |
| నారాయణపేట | 15.2 | 33.0 |
| నాగర్‌కర్నూల్ | 14.1 | 34.0 |
| జోగులాంబ గద్వాల | 15.6 | 33.0 |
| వనపర్తి | 14.9 | 35.1 |





ఉలన్ దుస్తులను కొనుగోలు చేస్తున్న ప్రజలు

## కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించే విధంగా కృషి చేయాలి..

### జిల్లా అధికారుల పరిచయ వేదిక కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘా రెడ్డి





అధికారుల పరిచయ వేదికలో వనపర్తి ఎమ్మెల్యే.మేఘా రెడ్డి,కలెక్టర్.తేజస్ నంద్ లాల్ పవార్, పాల్గొన్న ఆయా శాఖల అధికారులు

**వనపర్తి ,డిసెంబర్ 11,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో నూతన కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టనున్న వివిధ అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు అందించే విధంగా సమన్వయంతో కృషి చే యాలని వనపర్తి శాసన సభ్యులు గా ఎంపికైనా తర్వాత సోమవా రం సాయంత్రం తొలిసారిగా స్థానిక ఐ.డి.ఒ.సి.ప్రజావాణి హాల్లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అధ్యక్షతన జిల్లా అధికారు లతో తొలిసారి వస్తున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్,అదనపు కలెక్టర్ ఎస్.తిరుపతి రావు శాసన సభ్యులకు పుష్ప గుచ్చం,శాలు వాతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలను పక్షపాతం లేకుండా పారదర్శకంగా నిర్వహించారని జిల్లా యం త్రాంగాన్ని,అధికారులను ప్రశంసించారు.ప్రభుత్వ అభి వృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు అందించే విధంగా అధికారు లు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. కాం గ్రెస్ ఇచ్చిన 6 గ్యా రంటీ లలో తొమ్మిదవ తేదీన రెండు గ్యారం టీలను మహిళలకు ఆర్టీసిలో ఉచిత ప్రయాణం మహాలక్ష్మి,రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సహా యాన్ని 10 లక్షలకు పెంచటం అమలు చేయటం జరిగిందన్నారు.రెండు మూడు రోజుల్లో వనపర్తి జిల్లాలో ఆయా శాఖల వారీగా సమీక్ష నిర్వహిస్తామని,అందువల్ల గత 10 సంవత్సరాల్లో ఆయా స్కీమ్ ల వారీగా మంజూరు అయిన నిధులు,వాటి ఖర్చు,పూర్తి చేసిన పనులు తదితర పూర్తి వివరాలతో కూడిన నివేదికను సిద్ధం చేసుకోవాలని అధికారులను సూచించారు.ఇంజనీరింగ్, మున్సిపాలి టీ,వ్యవసాయ అనుబంధ శాఖలు తదితర అన్ని శాఖల పై సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా ప్రవేశ పెట్టే అభివృద్ధి,సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందిం చేవిధంగా ఆయా శాఖల అధికారులు,జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు.రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు,స్థానిక శాసన సభ్యులు తో కలిసి శాఖల వారీగా సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, శాఖల వారీగా నివేదికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.అదనపు కలెక్టర్ ఎస్.తిరుపతి రావు,జిల్లా అధికారులు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి...



ఫిర్యాదులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 11 ప్రభాతవార్త:** జిల్లా శాఖల వారిగా తమ శాఖల పరిధిలో ఉన్న అన్ని పెండింగ్ ఫిర్యాదు లను తక్షణమే పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ కె.సీతారా మారావు అధికారులను ఆదేశిం చారు. తెలంగాణ అసెంబ్లీ ఎ న్నికల నిర్వహణ తర్వాత జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఆదే శాల మేరకు సోమవారం ఉద యం నాగర్‌కర్నూల్ సమీకృత కలెక్టరేట్ ప్రజావాణి హాల్‌లో పీడీ డీఆర్డీఏ నర్సింగ్‌రావు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాసులుతో కలిసి ప్రజావాణి ఫిర్యాదు దా రుల నుంచి ఫిర్యాదులను అద నపు కలెక్టర్ కే.సీతారామారావు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులతో ఆయన మా ట్లాడుతూ జిల్లాలోని 3 నియోజకవర్గాల పరిధిలో ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో కృషి చేసిన అధికారులందరిని శుభా కాంక్షలు తెలిపారు. శాసనసభ ఎన్నికలు పూర్తయ్యాయని, తిరిగి పంచాయతీ రాజ్, పార్లమెంట్ ఎన్నికలు వచ్చే వరకు ఆయా శాఖల్లో పెండింగ్‌లో ఉన్న పనులన్ని పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా ప్రజావాణి ధరఖాస్తులు ఏమైనా ఉంటే వాటిని, కోర్టు కేసులు, బడ్జెట్‌కు సంబంధించిన పనులు పరిష్కరించాలని సూచించారు. శాఖపరమైన పనుల్లో పునరంకితం కావాలని, అదే సమ యంలో పని నైపుణ్యత పెంచుకునే ప్రయత్నం చేయాలని తెలిపారు. ప్రజావాణిలో మొత్తం 98 ఫిర్యాదులు వచ్చాయని, అందులో 80 ఫిర్యాదులు భూమికి సంబంధించినవి కాగా, 18 ఫిర్యాదులు గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్య, అటవీ తదితర శాఖలకు సంబంధించిన ధరఖాస్తులు అందాయని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికా రులు తదితరులు ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కేసీఆర్ సారు త్వరగా కోలుకోవాలి..

### - పరామర్శించిన మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్



మాజీ సీఎం కేసీఆర్‌ను పరామర్శిస్తున్న మాజీ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 11, ప్రభాతవార్త :** మాజీ సీఎం కేసీఆర్ త్వరగా కోలుకోవాలని, ఆయన ఆరోగ్యం కుదుటపడి వీలైనంత త్వరగా బయటకు రావాలని మాజీ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ కోరారు. హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో తుంటి ఎముక చికిత్స అనంతరం కోలుకుంటున్న కేసీఆర్‌ను ఆయన పరామర్శించారు. కేసీఆర్ ఆర్యోగం బాగుందని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. అందరూ ధైర్యంగా ఉండాలని మనో నిబ్బరం కోల్పోవద్దని సూచించారు. కేసీఆర్ కోలుకొని పార్టీ బాధ్యతలను చేపడుతారని, నేతలను, శ్రేణులను ముందుకు నడిపిస్తారని పేర్కొన్నారు.

## సమస్యలను ఎప్పటికప్పుడే పరిష్కరించాలి..

### విడియో కాన్ఫరెన్స్‌లో మండలాధికారులకు ఆదేశం.. ప్రజావాణలో ఫిర్యాదులు స్వీకరించిన కలెక్టర్ జి.రవినాయక్



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ రవినాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 11 ప్రభాతవార్త :** ప్రజా సమ స్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలె క్టర్ జి. రవినాయక్ తెలిపారు. శాసనసభ ఎన్నికల నేపథ్యంలో గత రెండు నెలలుగా నిలిచిపోయిన ప్రజావాణి కార్యక్రమాన్ని తిరిగి ఆయన సోమవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలో ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ప్రజావాణిలో ఫి ర్యాదులు సమర్పించేందుకు వచ్చిన వారితో ఫిర్యాదులను స్వీకరిం చారు. ఈ సందర్భంగా జిల్లా, మండల అధికారులతో ప్రజల సమ స్యలను నేరుగా తెలియజేసి వాటి పరిష్కారానికి చర్యలు తీసు కు న్నారు. సోమవారం వచ్చిన ఫిర్యాదుల్లో భూములకు సంబం ధించిన ఫిర్యాదులతో పాటు ఉద్యోగం, ఉపాధి వ్యక్తిగత సమస్య లకు సంబంధించినవి ఎక్కువగా వచ్చాయి.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా ఫిర్యాదులపై సంబంధిత శాఖల అధికారులను తన వద్దకు పిలిపించుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. అంతేకాక విడియో కాన్ఫరెన్స్ ద్వారా మండలస్థాయి అధికారులతో మాట్లాడుతూ సమస్యకు పరి ష్కారాన్ని త్వరగా చేయాలని ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావు, స్థానిక సంస్థల ఇంఛార్జి అదనపు కలెక్ట ర్, డిఆర్‌డిఐ యాదయ్య, జడ్పీ సీఈఓ జ్యోతి, ఆర్డీఓ అనిల్‌కు మార్, జిల్లా అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి హాజరై ప్రజల వద్దనుండి ఫిర్యాదులను స్వీకరించారు.



పజావాణికి బారులు తీరిన ఫిర్యాదుదారులు

## ఆక్రమణదారులపై కఠిన చర్యలు..

### మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి





మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 11 ప్రభాతవార్త :** ఇంచు భూమి ప్రభుత్వానిది ఎవరైనా ఆక్ర మణలు చేసిన చర్యలు తీసు కుంటామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. మహబూబ్ న గర్ మండల సర్వసభ్య సమావే శంలో పాల్గొని ఆయన ప్రసం గించారు. అంతకు ముందు మండలంలోని సర్పంచ్‌లు, అధికారులు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డిని ఘనంగా సన్మా నించారు. ప్రభుత్వ భూముల ను ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని ప్రభుత్వ భూములను కాపాడే బాధ్యత ప్రజా ప్రతినిధులపైన అధికారులపై ఉంటుందని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయితే రా బోవు తరానికి నష్టం చేసిన వాళ్లమవుతామని ఆయన చెప్పారు. సర్వసభ్య సమావేశంలో అధికా రులు సమర్పించిన ప్రగతి నివేదికలను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే విద్యాశాఖ సమర్పించిన నివేదిక సందర్భం గా పలు సూచనలు, సలహాలు చేసి మండలంలోని ఉన్నత పాఠశాలల సంఖ్యను, బాలికలకు ప్రత్యేకంగా కావాల్సిన టాయిలెట్ల అలాగే తాగునీటి సౌకర్యం గురించి అదనపు గదుల అవసరం గురించి అడిగి తెలుసుకున్నారు. వెంటనే విద్యాశాఖకు సంబంధించిన అన్ని రకాల వివరాలు, మరి యు మౌలిక సదుపాయాలు, అవసరాలను పూర్తి నివేదిక ఇవ్వాలని, ప్రత్యేకంగా బాలికలకు టా యిలెట్ల తాగునీటి సమస్యలు లేకుండా చేసుకోవాల్సిన బాధ్యత మన అందరిది అని ఈ ప్రభుత్వం లక్ష్యం విద్య,వైద్యం అని ఆయన చెప్పారు. రాజకీయాలకతీతంగా అభివృద్ధి- మిగతా2లో..

## ఎమ్మెల్యే కసిరెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**వెల్దండ, డిసెంబర్ 11 ప్రభాతవార్త:** నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో సోమవారం సింగిల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్, పార్టీ నాయకులు కృష్ణ ముదిరాజ్, రషీద్, బస్నమోని శ్రీనుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో



ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి పరుస్తానన్నారు. సన్మానించిన వారిలో ముదిగొండ రమేష్, కిష్టాలు, మల్లేష్ ముదిరాజ్, యాదయ్య, శ్రీను, కొండలు, రాజు, చంద్రశేఖర్, డేవిడ్, శివ, భరత్‌గౌడ్, ఆనంద్, ప్రశాంత్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## జనవరి 10వరకు సర్వే నిర్వహించాలి..

**- బడిబయటి పిల్లల లెక్క తేల్చాలి - మహబూబ్‌నగర్ డీఈవో రవీందర్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 11, ప్రభాతవార్త:** బడిబయటి పిల్లల సర్వే పక్కాగా నిర్వహించాలని వచ్చే నెల జనవరి 10వరకు సర్వే నిర్వహించాలని డీఈవో రవీందర్ అధికారులను ఆదేశించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆర్వీఎం హాల్‌లో జరిగిన బడి బయట పిల్లల సర్వేపై ఎంఈవోలకు కాంప్లెక్స్ హెచ్ఎంలకు మండలం నోడల్ ఆఫీసర్లకు , సీఆర్‌పీలకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన డీఈవో రవీందర్ పాల్గొని మాట్లాడారు.




ఈ సర్వేలు 11డిసెంబర్ వచ్చేఏడాది జనవరి 10వరకు నిర్వహించాలని తెలియజేశారు. సీఆర్‌పీలు రేపటి నుంచి సర్వేను మొదలు పెట్టాలని ఆదేశించారు. కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ పూర్తి పర్యవేక్షణ చేయాలని తెలిపారు. బడి బయటి పిల్లల లెక్కలను తేల్చాలని సూచించారు. మండల స్థాయిలో వివిధ అధికారులను కలుపుకొని సరైన విధంగా పూర్తి చేయాలన్నారు.

## కరాటే పోటీలలో పతకాలు సాధించిన చిన్నారులు..

**నారాయణపేట ప్రతినిధి, డిసెంబరు 11 ప్రభాతవార్త :** మాస్టర్ బుడోఖాన్ కరాటే దు స్పోర్ట్స్ వారి ఆధ్వర్యంలో మక్తల్ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో జాతీయ స్థాయి కరాటే పోటీలలో డ్రాగన్ షోటోఖాన్ కరాటే దు స్పోర్ట్స్ వారి చిన్నారులు బంగారు, వెండి, కాంస్య పతకాలు సాధించారు. అండర్ యు/12 కటాఫ్ విభాగంలో అభినవ్ బంగారు పతకం, అన్సారి వెండి పతకం, నిహాల్ కాంస్య పతకం



అదేవిధంగా అమ్మాయిల విభా గంలో యు/14 సంవత్సరాలు కటాఫ్ విభాగంలో ధరణి గ్రాండ్ ఛాంపియన్, కోమటి విభాగంలో కీర్తి గ్రాడ్ చాంపియన్‌లు సాధిం చారని కరాటే వ్యవస్థాపకులు సలాం బిన్ ఉమర్ ఒకప్రకటనలో తెలిపారు. ఇందుకు కృషి చేసిన మాస్టర్ సలీంను అభినందించారు. కార్యక్రమంలో సలాం బిన్ ఉమర్, చీఫ్ ఎగ్జామినర్ సి. అమ్రేష్, ఉపాధ్యక్షులు అంజన్ ప్రసాద్, టోర్నమెంట్ ఇంఛార్జి మహ్మద్ సలీంలు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఫౌండేషన్ ఆర్థిక సహాయం..

**కొత్తకోట, డిసెంబర్ 11, ప్రభాతవార్త :** కొత్తకోట పట్టణం 11వ వార్డుకు చెందిన సూగురు కిష్టమ్మ (68) అనారోగ్యంతో సోమవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న జె.ఎస్.రాములు ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియల (శవ పేటిక )నిమిత్తం రెండు వేల ఐదు వందల రూ



పాయలు (2500/)ఆర్థిక సహాయం అందజేశారు. మా స్వచ్ఛంద సేవా ద్వారా సామాజిక సేవ కార్యక్రమాలు, మృతి చెందిన బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం చేస్తున్నామని సంస్థ సభ్యులు సతీష్ రాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెఎస్ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు జె.సతీష్ రాజు, కర్ణ కుమార్, జైపాల్, కాలనీ యువకులు జే.ఆర్.కుమార్, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## హరి హర అయ్యప్పస్వామి దేవాలయం నూతన కమిటీ ఎన్నిక

**అమరచింత, డిసెంబర్ 11, ప్రభాతవార్త :** అమరచింత మున్సిపల్ కేంద్రంలో సోమవారం హరిహర అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి మాలాధారణ ధరించిన అయ్యప్ప స్వాములు నూతన కమిటీని ఎన్నుకున్నారు. హరి హర అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ గౌరవ అధ్యక్షులు, మాకం నరసింహులు, హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం నూతన కమిటీ అధ్యక్షులుగా మ్యాడమ్



కృష్ణ, ప్రధాన కార్యదర్శి, క్యామ భాస్కర్, ఉపాధ్యక్షులు, ఆంజనేయులు గౌడ్, నరసింహులు గౌడ్, కోశాధికారి, తోకలి రమేష్, సహాయ కార్యదర్శి, డిసి రాజశేఖర్, సలహాదారులు, లచ్చన్న గౌడ్, కమలాకర్ గౌడ్, పురుషోత్తం గౌడ్, కేశవులు గౌడ్, మేస్త్రి రాములు, తిరుమల లడ్డు సత్యనారాయణ, వీరితోపాటు ఆలయ ధర్మకర్తగా, కాడిగే గణేష్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.

## బిజెపి కార్యకర్తలు అధైర్య పడకండి అండగా ఉంటా

**బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర నాయకులు, మాదిరెడ్డి పద్మజా రెడ్డి**

**అమరచింత, డిసెంబర్ 11, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి పార్టీ ఓడిన బిజెపి కార్యకర్తలకు భరోసా కల్పించారు. సోమవారం అమరచింత మున్సిపల్ కేంద్రం లోని బిజెపి నాయకుల, కార్యకర్తలను కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పార్టీలకు గెలుపోటములు సహజమని



రాష్ట్రంలో ప్రజా సమస్యలపై బిజెపి పార్టీ పోరాడుతుందని ఆమె తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు బిజెపి కార్యకర్తలు సైనికుల్లా ప్రతి గడపకు తీసుకెళ్లాలని ఆమె కార్య కర్తలను కోరారు. మక్తల్ నియోజకవర్గంలో బిజెపి పార్టీ విజయానికి కృషిచేసిన నాయకు లకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

## వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డికి ఘనస్వాగతం...

**కొత్తకోట, డిసెంబర్ 11, ప్రభాతవార్త :** వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మేఘారెడ్డి సోమవారం కొత్తకోట ఉన్న ఆలయాలను దర్శిం చుకున్నారు. కొత్తకోట రాఘవేంద్ర స్వామి ఆలయం, కానాయపల్లి స్టేజి సమీపంలో ఉన్న కోటిలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజల కార్య క్రమాలు నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గంలో మంత్రి నిరంజన్ రెడ్డిపై భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేఘారెడ్డి



గెలుపొంది మొదటిసా రిగా కొత్తకోటకు వస్తున్న సందర్భంగా కొత్తకోట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ అర్చకులు నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. కోటిలింగేశ్వర ఆలయంలో మాజి సింగిల్ విండో అధ్యక్షుడు రావుల సురేంద్రనాథ్ రెడ్డి తన అనుచరులతో కలిసి ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా శాలువ పులమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంద వెంకటేష్, కానాయపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ లక్ష్మీనారాయణ, సిద్దయ్య, రవి, తోకలి వెంకటయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట...

**- రాజీవ్ ఆరోగ్యశ్రీ చేయూత రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పెంపు... - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**కల్వకుర్తి, డిసెంబర్ 11 ప్రభాతవార్త:** పేద ప్రజల వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన 6 గ్యారెంటీల్లో ఒక్కటైన రాజీవ్ ఆరోగ్యశ్రీ చేయూత సహాయాన్ని రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాజీ ఎంపీ మల్లురవి, కాంగ్రెస్ అధికార ప్రతినిధి, జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్‌లతో కలిసి కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రిలో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాల ప్రకారం నేడు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకానికి రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పేద వైద్య సహాయానికి పెంచడంతో పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని ఆయన తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా నిరుపేదలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందుతుందన్నారు. 6 గ్యారెంటీల్లో 2 గ్యారెంటీలను ప్రారంభించామని, 100 రోజుల్లో 6 గ్యారెంటీలను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేద వాడికి సంక్షేమం, వైద్యం, విద్య అన్ని సమానంగా అందుతాయన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో అభివృద్ధి చేసుకుందామని ఆయన సూచించారు. అనంతరం రాజీవ్ ఆరోగ్యశ్రీ పోస్టర్లను ఆవిష్కరిస్తూ



ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

పథకాన్ని ప్రారంభించారు. ప్రజలందరు ఆరోగ్య శ్రీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఎమ్మెల్యేగా ఎన్నికైన మొదటిసారి కసిరెడ్డి కల్వకుర్తి ప్రాంతానికి రావడంతో వైద్యులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, జెడ్పీటీసీ భరత్‌ప్రసాద్, ఎంపీపీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

సామ మనోహర చెన్నకేశవ, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ షానవాజ్‌ఖాన్, కౌన్సిలర్లు ఏజాస్, బోజిరెడ్డి, వెల్దండ సింగిల్‌విండో వైస్ చైర్మన్ సంజీవ్‌కుమార్‌యాదవ్, కాంగ్రెస్ నాయకులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, మోతిలాల్‌నాయక్, పుస్తకాల రాహుల్, సంతుయాదవ్, ఆసుపత్రి వైద్యులు శివరాం, యశోదబాయి, స్వర్ణలత, సిబ్బంది, వివిధ మండలాల గ్రామాల నాయకులు తదితరులు ఉన్నారు.

# ప్రజావాణి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికార యంత్రాంగం..

**ఉప్పునుంతల, డిసెంబరు 11 ప్రభాతవార్త :** ప్రతి సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మండలస్థాయి అధికారులచే ప్రజావాణి కార్యక్రమం నిర్వహించాలని జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గతంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించేవారు. కానీ ఉప్పునుంతల మండలంలో ప్రజావాణి కార్యక్రమానికి స్వస్తి పలికి సంవత్సరాలు గడిచిపోయాయి. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో జరిగిన సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించడంతో సోమవారం స్థానక తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు ఎవరూ హాజరు కాకపోవడం వారి నిర్లక్ష్యానికి ఇదే నిదర్శనమని చెప్పవచ్చు. గత పాలకుల అలసత్వం ప్రజల వద్దకు పాలనకాకుండా, ప్రజాప్రతినిధుల వద్ద పాలనగా మారిందని, దీంతో అధికారులు ఆడింది ఆట, పాడింది పాటగా మారింది. కానీ తిరిగి ప్రజల వద్దకు పాలన కొనసాగించాలని ప్రస్తుత ప్రభుత్వం ప్రక్షాళన చేపట్టింది. గత ప్రభుత్వ హయాంలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండకుండా ప్రజాప్రతినిధుల సూచన మేరకే పని చేశారని



ముగ్గురు అధికారులకు పరిమితమైన ప్రజావాణి

చెప్పవచ్చు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం హయాంలో ప్రజలవద్దకు పాలన కొనసాగిందని, పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ప్రజలకు, అధికారులకు సత్సంబంధాలు తెగిపోయాయి. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డప్పటి నుంచి ప్రజల వద్దకు పాలన కొనసాగించాలని సూచించినప్పటికి మండల స్థాయి అధికారంలో నిర్లక్ష్యం వీడలేదు. ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికలు పూర్తయినప్పటి నుంచి సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి రెవెన్యూ కార్యాలయం నుండి ఎంపిడిఓ, ఐసిడిఎస్ నుంచి అధికారం తప్ప మిగిలిన శాఖ అధికారులు ఎవరు హాజరు కాకపోవడంపై మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ వెంటనే స్పందించి ఉప్పునుంతల మండల స్థాయి అధికారులపట్ల దృష్టి సారించి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న అధికారులపై జిల్లా అధికారులకు సూచిస్తూ తగిన చర్యలు తీసుకుంటారని మండల ప్రజలు కోరుతున్నారు. ఒక్కొక్క మండలస్థాయి అధికారి చరిత్ర ఒక్కొక్క విధంగా ఉందని, వారి నిర్లక్ష్యం పట్ల తీవ్రమైన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. హాజరైన అధికారులు రెవెన్యూ రికార్డు అసిస్టెంట్ అబ్రహార్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మిరియాల అమృత, పంచాయతీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలో నింగి నుంచి నేల వరకు స్కామ్ లే..

**జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి**

**గద్వాల ప్రతినిధి డిసెంబర్ 11 ప్రభాతవార్త:** 60 ఏళ్ల కాంగ్రెస్ పరిపాలనలో దేశంలో సహజ వనరులు దోచుకుని దాచుకున్న కాంగ్రెస్ నేతలు ఇంకా చాలవన్నట్టు దోచుకుంటున్నారంటు డికె బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ నిన్న జరిగిన ఐటీ సోదాలు కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ ధీరజ్ సాహు ఇంట్లో 355 కోట్ల డబ్బులు ఐటీ డిపార్టుమెంటు రికవరీ చేసిన విషయం అందరికి విధితమే నీచ కాంగ్రెస్ నాయకులు అడ్డదారుల్లో ప్రజాధనాన్ని



దోచుకోవడం పరమావధిగా పెట్టుకుంది. కాంగ్రెస్ గత డెబ్బై ఏళ్లుగా స్కాములు చేసి ప్రజా ఖజానాను లూటి చేస్తునే ఉంది. 20 పైగా రాష్ట్రాల్లో ఓటమి పాలైన, ఇంకా ఇన్ని డబ్బులు దోచుకోవడం, దాచుకోవడం మానలేదు. సాహుకు 20 మెషిన్లు లెక్కించలేనట్లు డబ్బు ఎక్కడిది. దీనికి మల్లికార్జున్ ఖర్గే, సోనియాగాంధీ మరియు రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలి. ఈ డబ్బుతో దేశంలో ఏమి అరాచకం సృష్టించాలని, ఏ ఎన్నికల్లో ప్రజలను ప్రొలోభ పెట్టాలని ఆలోచిస్తున్నారో అనే విషయాలు కూడా అధికారులు బయట పెట్టించాలి. దేశ వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ బడా నాయకుల ఇంట్లో సోదలు చేసి డబ్బు బయటపెట్టించాలి. కాంగ్రెస్ కుటిల రాజకీయాలను ఎండగట్టడానికి బిజెపి ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్, ఎక్బోటే, అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు, పట్టణ అధ్యక్షుడు బండల వెంకటరాములు, జిల్లా ఐటి సెల్ కన్వీనర్ చిత్తారి కిరణ్, మైనార్టీ పట్టణ అధ్యక్షుడు అసిఫ్, బిజెపి సీనియర్ నాయకులు అనిల్, ఢిల్లీ క్రిష్ణ , పాండు, రాజు, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

## బాధితులకు న్యాయం చేస్తాం..

**పోలీస్‌శాఖ చిత్తశుద్ధితో పనిచేస్తుంది .. ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ**

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 11 ప్రభాతవార్త :** శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పని చేస్తుందని, బాధితులకు అండగా ఉంటూ ఫిర్యా దులపై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హర్షవర్దన్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేం ద్రంలోని జిల్లాపోలీస్ కార్యాలయంలో ప్రజా వాణి సందర్భంగా వివిధ సమస్యలపై వచ్చిన ప్రజా ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించారు. ఈ సంద ర్భంగా ఎస్పీ ప్రజావాణిలో బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదులపై ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులతో మాట్లాడుతూ పోలీస్ పరిధిలోని ప్రతి అంశాన్ని పరిష్కరించడం, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుదారులు సివిల్ వివాదాలను కోర్టులోనే పరిష్కరించుకోవలసిందిగా వారికి



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ హర్షవర్ధన్

సూచించారు. బాధితులకు ఖచ్చి తంగా న్యాయం జరుగుతుందని తెలియజేస్తూ చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తూ శాంతిభద్రతల పరి స్థితులకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు.

## బిసి కులగణన చేపట్టాలి తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

**బిసి సేన నాయకుల డిమాండ్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 11 ప్రభాతవార్త :** రాష్ట్రంలో బిసి కులాల జనగణన చేపట్టిన అనంతరమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బిసిసేన నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జడ్చర్ల పట్టణంలోని మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో బిసి సేన నాయకుల సమావేశంలో బిసిసేన నాయకుల సమావేశంలో బిసి సేన మండల అధ్యక్షులు బొల్లెమోని నిరంజన్, మండల ప్రధాన కార్యదర్శి గొడుగు నరసింహులు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే తక్షణమే బిసి కులాల గణ చేపడతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్‌గాంధి ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో బిసి కులాల గణన




సమావేశంలో మాట్లాడుతున్న బిసిసేన మండల అధ్యక్ష, కార్యదర్శులు

చేపట్టిన తర్వాతే జనాభా దామాషా ప్రకారం వారు ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికలలో 44 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే సర్పంచ్, వార్డు మెంబర్ ఎన్నికలలో, వేలాదిమంది బిసిలు నష్టపోయే అవకాశం ఉంది. కాబట్టి ఇచ్చిన హామీని అమలు పరచాలని కోరారు. అన్ని బిసి ఉపకులాలకు ఇచ్చిన హామీప్రకారం కార్పొరేషన్లను ఏర్పాటు చేసి 100 శాతం సబ్సిడితో రాయితీ రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి లింగంపేట శేఖర్, మండల ప్రధాన కార్యదర్శి గొడుగు నరసింహులు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్, పట్టణ అధ్యక్షులు శివరాములు, చెన్నయ్య యాదవ్, నాగరాజు, రాజు పాల్గొన్నారు.

## ఆక్రమణదారులపై కఠిన చర్యలు..

**మొదటి పేజీ తరువాయి భాగం..**

చేసుకుందాం అని అన్నారు. ఇక నా దృష్టిలో ఇక పార్టీలు ఉండవు. ఎన్నికల వరకే పార్టీలు పరిమతం, ఇకనుండి పార్టీలను పక్కకు పెట్టి, ప్రజలు ఇచ్చిన పదవి వారి అభ్యున్నతికి పని చేయాలని ఆయన సూచించారు. వ్యవస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, సంక్షేమం అనేది పేదవారికి ముంగిట్లోకి రావాలని ఆయన కోరారు. విభేదాలు, విరోధాలు మరిచిపోదాం ప్రజలకు అవసరాలు తీర్చాలని ఆయన ప్రజాప్రతినిధులకు అధికారులకు సూచించారు. ఇకనైనా సిస్టంను మార్చుకోకపోతే జరిగే పరిణామాలకు అందరం బాధ్యులమే అని, మంచి సంకల్పంతో ముందుకుపోదామని ప్రజల చేత ఎన్నుకున్న వారిమి కాబట్టి వారికి సేవ చేసుకోవాలని



హాజరైన సభ్యులు

ఆయన చెప్పారు. రేషన్ కార్డుల డిమాండ్ ప్రజల నుంచి అధికంగా ఉందని పలువురు సర్పంచ్‌లు ఎమ్మెల్యే దృషికి తీసుకుని వచ్చారు. గ్రామంలో తీర్మాణం చేయాలని, ప్రభుత్వానికి ఆ తీర్మాణం కాపీని అందించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎంపిపి సుభాశ్రీ, జడ్పీటిసి వెంకటేశ్వరమ్మ, ఎంపిడిఓ గోవిందరెడ్డి, ఉపాధ్యక్షురాలు అనిత, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, ప్రాథమిక వ్యవసాయ శాఖ ఛైర్మన్ రాజేశ్వర్‌రెడ్డి, రైతుబంధు ఛైర్మన్ దేవేందర్‌రెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## మాజి సీఎం కేసీఆర్‌ను పరామర్శించిన నిరంజన్ రెడ్డి

**వనపర్తి, డిసెంబర్ 11, ప్రభాతవార్త:** హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో తుంటిఎముక శస్త్ర చికిత్స అనంతరం కోలుకుంటున్న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను సోమవారం మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి



నిరంజన్ రెడ్డి కలిసి పరామర్శించారు. అనంతరం వారి యోగక్షేమాలు తెలుకొని, ధైర్యంగా ఉండాలని కేసీఆర్ ను కోరారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన రామునాయక్

**కోయిల్‌కొండ, డిసెంబరు 11 ప్రభాతవార్త :** జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎం. రామునాయక్ సోమవారం మండలంలోని రాజునాయక్ తండావా సులతో కలిసి నారాయణపేట నూతన ఎమ్మెల్యే పర్ణికరెడ్డిని కలిసి పూలమాల



ల శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల పర్యటనకు రావాల్సిందిగా నూతన ఎమ్మెల్యేను ఆహ్వానించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కె.చంద్రశేఖర్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్, మాజీ రిటైర్డ్ ఎస్సై హనుమంతునాయక్ పాల్గొన్నారు.

## పిచ్చికుక్క కరచి ఏడు మందికి గాయాలు..


**ముగ్గురికి తీవ్ర గాయాలు**

**మల్దకల్, డిసెంబరు 11 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో సోమవారం ఉదయం పిచ్చికుక్క కరచి ఏడు మందికి పైగా గాయాలు కాగా మ రో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర గాయాలైన వారిలో వడ్డె భీమన్న, బాల్నాయక్, ఏలిషా అనే ముగ్గురికి తీవ్రంగా గాయపరిచింది. గ్రామంలో ఒకేరోజు



పది మందికి పిచ్చికుక్క కరవడంతో గ్రామస్తులు ఆందోళన చెందారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా. స్వరూపారాణి ప్రాథమిక చికిత్స నిర్వహించి గద్వాల ఏరియా ఆసుపత్రికి రెఫర్ చేశారు. గ్రామాలలో పిచ్చికుక్కలు రోజు రోజుకు పెరగడంతో ఆ గ్రామాల ప్రజలు భయాందోళన చెందుతున్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది పిచ్చికుక్కను చంపేశారు.

## గద్వాల ఎమ్మెల్యేను సన్మానించిన మేకల సోంపల్లి మాజీ కోఆప్షన్ మెంబర్ అహ్మద్



**మల్దకల్ డిసెంబర్ 11, ప్రభాతవార్త:** గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి రెండోసారి ఎమ్మెల్యే కావడంతో మల్దకల్ మండలం మేకల సోంపల్లి గ్రామానికి చెందిన మాజీ కోఆప్షన్ అహ్మద్ ఎమ్మెల్యేకు పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు బి.తిమ్మప్ప, టిఆర్ఎస్ నాయకులు బైని నాగరాజు, సిఆర్పి బాలగౌడ్, చాకలి వెంకట్ రాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందించాలి..

**18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరిని జాబితాలో చేర్చాలి**
**విసిలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్**
**హాజరైన మహబూబ్‌నగర్ కలెక్టర్ జి. రవినాయక్**


విసికి హాజరైన కలెక్టర్ జి. రవినాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 11 ప్రభాతవార్త :** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చేర్చుతూ ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ ఆదేశించారు. సోమవారం ఆయన హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఓటరు ధృవీకరణ,ఓటరు జా బితా తయారీ తదితరఅంశాలపై విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓటరు నమోదుకు జనవరి 1, 2024ను ప్రామాణికంగా తీసుకుని అప్పటి వరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పించేలా చూడాలని తెలిపారు. ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు జాబితాలో మరణించిన ఓటర్ల వివరాల తొలగింపు, లాజి కల్ పొరపాట్లు, డెమో గ్రాఫికల్ పొరపాట్లను పూర్తిస్థాయిలో సవరించాలని అధికారులను ఆదేశిం చారు. జనవరి 6,2024న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసి, జనవరి 22, 2024 వరకు జాబితాపై అభ్యంతరాలను స్వీకరించి, ఫిబ్రవరి 2, 2024 లోగా అభ్యంతరాలను, పూర్తి స్థాయిలో పరిష్కరించి, ఫిబ్రవరి 8,2024న తుది ఓటరు జాబితా ప్రచురించాలని ఆయన స్పష్టం చేశారు. 18 సంవత్సరాలు నిండి నూతనంగా ఓటుహక్కు పొందుతున్న వారి జాబితా ప్రత్యేకంగా రూపొందించాలని, అదే సమయంలో వివిధ వయసులో గల వారి జాబితాను ప్రత్యేకంగా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం ఈ ఓటరు జాబితా రూపకల్పన కీలకపాత్ర పోషిస్తుందని అర్హులైన వారందరికి తప్పనిసరిగా ఓటుహక్కు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. జిల్లా కలెక్టర్ జి. రవినాయక్, మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర ఈఆర్ఓలు అనిల్‌కుమార్, ఎస్.మోహన్‌రావు, నటరాజ్‌లు ఈ విడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

## జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు
## మక్తల్ విద్యార్థి అభినందించిన ఎమ్మెలే శ్రీహరి


విద్యార్థినిని అభినందించిన ఎమ్మెల్యే

**నారాయణపేట ప్రతినిధి,డిసెంబరు 11 ప్రభాతవార్త :** ఈనెల 8 నుండి 9వతేదీ వరకు వరంగల్ జిల్లాలో జరిగిన 67వ రాష్ట్రస్థాయి గేమ్స్ పోటీలో అండర్ 14 బాలుర విభాగంలో బసంత్ లాంగ్ జంప్‌లో బంగారు పతకం, 400ల మీటర్ల పరుగులో వెండి పతకం సాధించినట్లు కోచ్ జగదీశ్ తెలిపారు.పతకాలు సాధించిన బసంత్‌ను (మహాత్మా జ్యోతిరావుపూలే స్కూల్ మక్తల్) ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో నిరంతరం క్రీడాకారులకు ఉచితంగా అథ్లెటిక్స్‌లో శిక్షణ ఇస్తూ ఎంతోమంది క్రీడాకారులను రాష్ట్ర,జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దుతున్న జగదీశ్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందిస్తూ రాష్ట్రస్థాయి పోటీల్లోబంగారు పతకం సాధించిన బసంత్‌ను అభినందిస్తూ విజయం సాధించాలని కోరారు. కోచ్ జగదీశ్, మహాత్మ జ్యోతిరావు పూలె ప్రధానోపాధ్యాయులు రాములు, కాంగ్రెస్ నాయకులు రవి, మధు, శ్రీహరి పాల్గొన్నారు.

## రెచ్చిపోతున్న దొంగలు..

**ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసిన కాలనీవాసులు**

**నారాయణపేట ప్రతినిధి,డిసెంబరు 11 ప్రభాత వార్త :** నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో శ్రీరామ్‌నగర్ కాలనీ, అయ్యప్ప కాలనీ, రయిమానియా కాలనీ, పద్మావతి కాలనీ మక్తల్ పట్టణంలోని 7వ వార్డులో దొంగల భీభ త్సంతో ప్రజలు భయందోళనకు గురవుతున్నా రు. రాత్రిఫోన్లు చేసినా కూడా ఎస్సై స్పందించడం లేదని కాలనీ వాసులు వాపోతున్నారు. కాలనీ లోని ఇళ్లలో తలుపులు కొట్టి ఇళ్లలోకి చొరబడినట్లు స్థానికులు ఎమ్మెల్యేకు వివరించారు. వారు వెం టనే సిఐతో ఫోన్‌లో మాట్లాడి రాత్రివేళల్లో గస్తీ తిరుగుతారా లేక నన్ను తిరగమంటారా అని ఫోన్ లో అడిగారు. ఇకనైనా రాత్రి వేళల్లో గస్తీ పెంచుతారా లేదా అని ఉన్నతాధికారులను ప్రశ్నించారు. మరీ పోలీసులు స్పందిస్తారా లేదా వేచి చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## పన్నులు సకాలంలో వసూలు చేయాలి..

**జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్**


అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి,డిసెంబరు 11 ప్రభాత వార్త :** మున్సిపాలిటీ పరిధిలోఅన్ని రకాల పన్నులు సకాలంలో వసూలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. సోమవారం విడియో కాన్ఫరెన్స్ చాంబర్‌లో నారాయణపేట, మక్తల్, కోస్గి మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మూడు మున్సిపాలిటీల పరిధిలో టాక్స్, రెంట్ కలెక్షన్లు, ట్రేడ్ లైసెన్స్ పూర్తి చేయాలన్నారు. అలాగే ఇంజనీరింగ్ పనులను పూర్తి చేయాలన్నారు. ఎప్పటికప్పుడు నివేదిక పంపాలని కమిషనర్లను ఆదేశించారు. కార్యక్రమంలో కమిషనర్లు, అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి అధికారులు సహకరించాలి:ఎమ్మెల్యే


అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**నారాయణపేట ప్రతినిధి,డిసెంబరు 11 ప్రభాత వార్త :** సోమవారం ఎమ్మెల్యే కార్యాలయం దగ్గర జిల్లా అధికారులు హాజరై ఎమ్మెల్యేకు పూలమొక్క అందజేసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శాఖల వారిగా సమీక్ష నిర్వహిస్తారని అందరు సిద్ధం చేసుకోవాలన్నారు. అప్పటివరకు మంజూరు లిస్టు గ్రామాల వారిగా, నియోజకవర్గ వారిగా అందజేయాలన్నారు. మంజూరైన ప్రతి స్కీం జాబితా నడుస్తున్నది. పెండింగ్‌లో ఉన్నవి తెలపాలన్నారు. అందరు సమిష్టిగా కృషిచేసి జిల్లా అభివృద్ధికి పాటుపడదామని జిల్లా అధికారులు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు తెలిపారు.

## శివాలయంలో కోటిదీపార్చన..




**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 11, ప్రభాతవార్త :** జడ్చర్లలోని పాతబజార్ శివాలయంలో భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. సోమవారం కార్తీక మాసం చివరి సోమ వారం సందర్భంగా ఆలయంలో వేకువజాము నుంచి భక్తులు బారులుదీరారు. ఉదయాన్నే స్నా నమాచరించి ఆలయానికి చేరుకొని కోటి దీపా ర్చన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం ఒకేసారి సామూహికంగా అందరూకలిసి కోటి దీపార్చనలో పాల్గొన్నారు. దీపారాధన చేయడం వల్ల సమాజానికి శాంతి సౌభాగ్యాలు కలుగుతాయని వంశపారపర్య ధర్మకర్త భార్గవ్ శర్మతెలిపారు. కార్యక్రమంలో గోపీ శర్మ, కిరణ్ శర్మ, ప్రసన్న లక్ష్మి,జ్యోతి, కుమ్మరి అశ్విని, రాజు, గోనెల రాధాకృష్ణ,సంగీత మాస్టారు నరసింహులుగౌడ్ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసి శుభాకాంక్షలు

**వీపనగండ్ల, డిసెంబర్ 11,ప్రభాతవార్త:**కొల్లాపూర్ శాసనసభ్యులు,పర్యటక శాఖ,ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా,హైదరాబాదులోని వారి నివాసంలో తెలంగాణ దండోరా తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు,తెలంగాణ జానపద కళాకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రామన్న మాదిగ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....కొల్లాపూర్ నియోజవర్గంలోని ఆయా గ్రామాల్లో ప్రభుత్వ హాస్పిటల్ లో అంబులెన్స్ ఏర్పాటు చేయాలని,అలాగే అదనపు డాక్టర్లు పెంచాలని మంత్రి జూపల్లి కృష్ణారావును కోరారు.సానుకూలంగా స్పందించిన మంత్రి జూపల్లి.ఈ కార్యక్రమంలో తెలంగాణ దండోరా రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు దొమ్మాటి శివకుమార్ మాదిగ,తెలంగాణ దండోరా నాయకులు రవికుమార్,మద్దిలేటి,విద్యార్థి సంఘం నాయకుడు మీసాల ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన మండల విద్యాధికారి



**ఉట్కూర్,డిసెంబరు 11 ప్రభాతవార్త :** మండల విద్యాధికారి వెంకటయ్య ఎంపియుపిఎస్ నిడుగుర్తి పాఠశాలను సందర్శించారు. తరగతిలో విద్యార్థుల స్థాయిలను పరీక్షించి సంతృప్తి చెందడం జరిగింది. ఉపాధ్యాయులు అందరు తప్పనిసరిగా ఎఫ్ఆర్ఎస్ ఆప్‌లోనే హాజరు తీసుకోవాలని రాని విద్యార్థుల హాజరుకై కాల్ సెంటర్‌కి ఫోన్‌చేసి సలహాలు తీసుకోవాలని సూచించారు. అలాగే పాఠ్య పుస్తకాలను, వర్క్ షీట్‌లను రెండింటిని సమర్థవంతంగా కొనసాగించాలని వారాంతంలో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి ఎప్పటికప్పుడు మూల్యాంకనం చేసి సంతకాలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయులు పద్మ, సునిత, వెంకటప్ప, సుజాత, సలాం, లియాఖత్, శ్రీనివాస్, ఆంజనేయులు పాల్గొన్నారు.

# తాంత్రికుడే నరహంతకుడా?


నాగర్‌కర్నూల్‌లో నిందితుడు సత్యంయాదవ్ ఇండ్లు

- ఒంటి చేత్తో వరుస హత్యలు..
- నాగర్‌కర్నూల్‌లో సీరియల్ కిల్లర్ ఉదంతం..
- భూములు, డబ్బుల కోసమే..
- 20మందికి పైగా హతమార్చినట్లు అనుమానాలు
- క్షుద్ర పూజల పేరుతో అఘాయిత్యాలు
- ఘట్‌కేసర్ హత్యతో వెలుగుచూపిన సత్యంయాదవ్ అఘాయిత్యాలు
- రాష్ట్ర, జిల్లా సరిహద్దుల దాటి హత్యలు
- పోలీసుల నిర్వాహకుల వల్లే మరిన్ని ఘటనలు


సత్యంయాదవ్ (ఫైల్)

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్11 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన సీరియల్ కిల్లర్ సత్యంయాదవ్ హత్యల పరంపర వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. భూములు, డబ్బుల కోసం వరుస హత్యలు చేస్తూ వనపర్తి జిల్లా వీపనగండ్ల మండలానికి చెందిన ఓ వ్యక్తిని ఘటకేసర్ వద్ద హతమార్చిన కేసులో తీగ లాగితే డొంక కదిలిన చందంగా సత్యంయాదవ్ వరుస హత్యల వ్యవహారం బయటపడింది. సమాజంలో పూజలునిర్వహించే అమాయకుడిగా నటిస్తూ ఓ జాతీయ రాజకీయ పార్టీ సభ్యుడిగా ఉంటూ ఈ హత్యల పరంపరు కొనసాగించాడు. విషయం కాస్త బయట పడుతుండటంతో ఆ పార్టీ నుంచి అతనిని సస్పెండ్ చేసిన విషయం విధితమే. ఈ సీరియల్ కిల్లర్ అమాయకులైన ప్రజల అవసరాలు ఆసరాగా చేసుకొని వారిని క్షుద్రపూజలు,డబ్బుల ఆశ చూపివారి నుంచి అందినంత దోచుకొని ఆ తర్వాత విషయం బయటకు రాకుండా ఒంటి చేతితో హత్యల పరంపరకు తెర దీసినట్లు తెలుస్తోంది.

రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన వనపర్తి జిల్లా రేవల్లి మండలం నాగాపూర్‌లో ముస్లిం కుటుంబంలోని చిన్నారి పాపతో సహా ముగ్గురిని హతమార్చిన ఘటనలో కూడా ఇతని హస్తం ఉన్నట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చినట్లు సమాచారం. హత్యకు గురైన కుటుంబానికి పలుప్రాంతాల్లో ప్లాట్లతో పాటు వ్యవసాయ భూములు ఉండటంతో వాటిని రిజిస్ట్రేషన్ చేసుకొని డబ్బులు ఇవ్వకుండా హతమార్చినట్లు ఆరోపణలు ఉన్నాయి.ఇది ఇలా ఉండగా నాగంకర్నూల్ మండలం గన్యాగుల గ్రామానికి చెందిన ఓ మేస్త్రీని వనపట్ల గేటు సమీపంలో హతమార్చిన ఘటనలో సైతం ఇతను నిందితుడిగా ఉన్నట్లు సమాచారం. మేస్త్రీ నుంచి వ్యవసాయ భూమిని రిజిస్ట్రేషన్ చేసుకొని డబ్బులు అడగడంతో హత్య చేసి నట్లు ఇతనిపై ఆరోపణలు ఉన్నాయి. అదే విధంగా నాగర్‌కర్నూల్ మండలం బొందలపల్లి గ్రామానికి చెందిన తండ్రి, కుమార్తెలను సైతం సత్యం యాదవ్ హతమార్చినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వీరి కుటుంబానికి ఐదున్నర ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా క్షుద్ర పూజలు చేసిన పిదప భూమిని తన పేర రిజిస్ట్రే షన్ చేయాలని కోరగా అర ఎకర భూమి ఇవ్వడానికి అంగీక రించగా రిజిస్ట్రేషన్ మాత్రం మొత్తం భూమిని చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయం ఎక్కడ బయటపడుతుందో నన్న కారణంతో సదరు వృద్ధుడిని ఏపీలోని అనంతపురం జిల్లా లోని ఓపాడుబడిన దాబా లోని బాత్రూంలో హతమార్చి మొఖంపై యాసిడ్ పోసి మంట పెట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. అదే విధంగా వీపనగండ్ల మండలానికి చెందిన ఓ కుటుంబం హైదరా బాద్‌లో నివాసం ఉంటుంది. ఆ కుటుంబానికి సత్యంయాదవ్‌తో ఏర్పడిన పరిచయంతో ఆ కుటుంబానికి చెందిన ఇంట్లో బంగారం ఉందని క్షుద్ర పూజల ద్వారా బయటకు తీస్తానని నమ్మబలికి వారి నుంచిరూ.10లక్షల దాకా తీసుకున్నట్లు తెలుస్తోంది. రూ.10లక్షల తిరిగి ఇవ్వాల్సి వస్తుందన్న కారణంతో సదరు వ్యక్తిని ఎవరితో మాట్లాడకుండా, ఇంట్లో వారికి చెప్పకుండా ఘట్‌కేసర్ ప్రాంతానికి రావాలని సత్యంయాదవ్ చెప్పడంతో సదరు వ్యక్తి అనుమానంతో భార్యకు సత్యంయాదవ్ వద్దకు వెళ్తున్నానని చెప్పి వచ్చినట్లు తెలి సింది. తీరా ఘట్‌కేసర్ చేరుకున్న సదరు వ్యక్తి భార్యకు ఫోన్ చేసి తన ఫోన్ స్విచాఫ్ చేస్తున్నానని, మూడు రోజుల పాటు అందుబాటులో ఉండనని చెప్పినట్లు సమాచారం. క్షుద్ర పూజలకు వురమాయించి పూజలు చేస్తున్న క్రమంలోనే అతనిపై యాసిడ్ పోసి హత్య చేసినట్లు నిందితుడిపై ఆరోపణలు వస్తున్నాయి. ఈ హత్య ఘటనతో పోలీసులు తీగ లాగితే డొక కదిలిన చందంగా వరుస హత్యల సంఘటనలు వెలుగు చూశాయి. సత్యం యాదవ్ ఒంటి చేతితో ఈ వరుస హత్యలకు పాల్పడినట్లు పోలీసుల విచారణలో ఒప్పుకున్నట్లు సమాచారం. ఎవరికి అనుమానాలు రాకుండా హత్యకు సంబంధించిన అనవాళ్లు దొరకకుండా ఇప్పటి వరకు పోలీసులు, చట్టం కళ్లు గప్పి వరుస హత్యలకు పాల్పడినట్లు నిందితుడి వ్యవహారం ఘట్‌కేసర్ హత్య ఉదాంతంతో బయట పడిందని చెప్పవచ్చు. హత్య చేయాలని అనుకున్న వారిని వారి స్వస్థలాలకు దూరంగా జిల్లా, రాష్ట్ర సరిహద్దులు దాటించి హత్యలు చేసినట్లు పోలీసుల విచారణలో వెలుగు చూసినట్లు సమాచారం. ఇదిలా ఉండగా గతంలో నాగర్‌కర్నూల్ మండల పరిధిలో గన్యాగుల గ్రామానికి చెందిన మేస్త్రీ హత్య ఘటనలో సత్యంయాదవ్ పాత్ర ఉన్నట్లు అప్పట్లో మీడియాలో కథనాలు వచ్చిన అప్పటి సీఐ ఈ ఘటనపై నిందితుడికే వంత పాడినట్లు ఆరోపణలు వచ్చాయి. సత్యంయాదవ్ అప్పటి సీఐ బంధువుల పేర ఒక ప్లాటును సైతం రిజిస్ట్రేషన్ చేసినట్లు ఆరోపణలు రావడంతో తిరిగి ఆ ప్లాటును రిజిస్ట్రేషన్ చేయగా అప్పట్లో ఈ వ్యవహారం చర్చానీయాంశంగా మారి సీఐని బదిలీ చేసే వరకు వెళ్లిందని చెప్పవచ్చు. అప్పుడే లోతైన విచారణ జరిపి సత్యంయాదవ్‌పై చర్యలు తీసుకొని ఉంటే ఇంత మంది బలయ్యే వారు కాదనే సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇంత మందిని పొట్టన పెట్టుకున్న సీరియల్ కిల్లర్‌పై పూర్తి స్థాయిలో విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని ప్రజలు కోరుతున్నారు. సత్యంయాదవ్ పోలీసుల అదుపులో ఉన్నట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో పోలీసుల వివరణ కోరగా దాటవేసే ప్రయత్నం చేస్తున్నారు. మంగళవారం ఎస్పీ సమక్షంలో సీరియల్ కిల్లర్ సత్యంయాదవ్ కేసు వ్యవహారాన్ని మీడియా సమావేశంలో వెల్లడించే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఏదీ ఏమైనా కిల్లర్ వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిందని చెప్పవచ్చు.


నాగపూర్‌లో ఒకే కుటుంబానికి చెందిన నలుగురి దారుణ హత్య (ఫైల్ ఫోటోలు)


నాగర్‌కర్నూల్‌లో నిందితుడు సత్యంయాదవ్ ఇండ్లు

## పేదలకు సహాయం చేయడంలో ఆనందం ఉంది

**-తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో ఆటా పాలు పంచుకుంటుంది.**
**-పాల్గొన్న ఆటా వేడుకల చైర్, ఎలెక్ట్ ప్రెసిడెంట్ జయంత్ చల్లా**



సమావేశంలో మాట్లాడుతున్న ఆటా వేడుకల చైర్, ఎలెక్ట్ ప్రెసిడెంట్ జయంత్ చల్లా

**అచ్చంపేట, డిసెంబర్11 ప్రభాతవార్త:** పేదలకు సహాయం చేయడంలో ఆనందం ఉంటుందని ఆటా వేడుకల చైర్, ఎలెక్ట్ ప్రెసిడెంట్ జయంత్ చల్లా అన్నారు. తెలంగాణలో నల్లమల్ల అడవుల సమీపంలో గల నాగర్‌కర్నూల్ జిల్లాలో గిరిజన ప్రాంతం దోమల పెంట హైస్కూల్‌లో బ్రహ్మగిరి సేవా సొసైటీ వారి సహకారంతో స్కూల్ బ్యాగులు, కంప్యూటర్ సామాగ్రి, స్మార్ట్ టీవీ, స్కూల్ పెయింటింగ్‌కు మొత్తం రూ.25వేల ఆర్థిక సహాయం, వైద్య సేవలు అందేలా గ్రోసేవతో సమన్వయం, అలాగే మన్ననూరు రేంజ్‌కు చెందిన భోగాపూర్ గ్రామంలో చెంచు గిరిజనుల ఆటా బృందం సందర్శించి వారితో మాట్లాడి వారికి నిత్యావసర సరుకులు,బట్టలు, దుప్పట్లు, చెప్పులు, కొంత ఆర్థిక సహాయం లాంటి సహాయక చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా జయంత్ చల్లా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాల అభివృద్ధిలో ఆటా పాలుపంచుకుంటుందన్నారు. ఇక్కడి గిరిజనులకు సేవా కార్యక్రమాలు చేపట్టాడం మాకు చాలా స్ఫూర్తిని ఇచ్చిందన్నారు.ఇక్కడి ప్రాంత అభివృద్ధి కొరకు ఎమ్మెల్యే వంశీకృష్ణతో కలిసి చర్చించామని తెలిపారు. ప్రభుత్వం తరుపున ఈప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని అభ్యర్థించామన్నారు. గిరిజనులు మమ్మల్ని స్వాగతించిన తీరు నిజంగా అద్భుతమన్నారు. ఇక్కడి వారికి ఇంకేమైనా సహాయం కావాలన్న ఆటాతరుపున చేయడానికి తాము సిద్దంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆటా వేడుకలో కో చైర్మన్ వేణు సంకినేని,ఆటా సెక్రెటరీ రామకృష్ణారెడ్డి, ఆటా కోశాధి కారి సతీష్‌రెడ్డి, 18వ ఆటా కాన్ఫరెన్స్ నేషనల్ కోఆర్డినేటర్ సాయి సూదిని,ఆటా జాయింట్ సెక్రెటరీ రవీందర్ గూడురు, మీడియా కోఆర్డినేటర్ ఈశ్వర్‌బండా, పాస్ట్ ప్రెసిడెంట్ కరుణాకర్ మాధవరం,ఆటాబోర్డు ఆఫ్ ట్రస్టీస్ నరసింహారెడ్డి, ద్యాసాని,కాశీ కొత్త, రాజ్ కక్కర్ల, ఆటా ఇండియా కోఆర్డినేటర్ అమృత్‌ముళ్లపూడి,స్థానిక కోఆర్డినేటర్ శివశంకర్‌రెడ్డి ఉన్నారు.

## జాతరను బ్రహ్మాండంగా చేసుకుందాం..


**సామాన్యుడిలా స్వామివారి దర్శనం చేసుకుంటా**
**జాతర ఉత్సవాలపై ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సమీక్ష**


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**నారాయణపేట ప్రతినిధి,డిసెంబరు 11 ప్రభాతవార్త:** మక్తల్ పడమటి ఆంజనేయస్వామి జాతర ఉత్సవాలను కనివిని ఎరుగని రీతిలో బ్రహ్మాండంగా నిర్వహించుకుందామని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సూచించారు. ఆంజనేయస్వామి ఆలయంలో జాతర సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ముఖ్యంగా మక్తల్ పట్టణంలోని నలుమూలలా మున్సిపాలిటీ స్వాగతాల వద్ద బ్రహ్మోత్సవాల ఆహ్వానం మేరకు లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. పట్టణంలో సైతం ఘనంగా లైటింగ్ ఉండాలని ఆదేశించారు. మున్సిపల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఆ మూడు రోజులు పట్టణంలో దుమ్ము లేకుండా చూడాలని, ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేయాలని తెలిపారు. పోలీస్ అధికారులు కట్టుదిట్టమైన భద్రత చేపట్టి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని కరారు. దాదాపు లక్ష మందికిపైగా భక్తులు హాజరయ్యే అవకాశం ఉండడంతో పోలీస్ సిబ్బంది తగినంతగా చేసుకోవాలని సూచించారు.గ్రామాల నుంచి రాకపోకలు సజావుగా సాగేందుకు బస్సుల సంఖ్యను పెంచాలని డిపో మేనేజర్‌ను కోరారు. జాతర ఉత్సవాలని కనివిని ఎరుగని రీతిలో బ్రహ్మాండంగా చేపట్టి ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేయాలని కోరారు. సమావేశంలో తహసిల్దార్ సువర్ణరాజు, మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్,ఈఓ శ్యాంసుందరాచారి, డిపో మేనేజర్ లక్ష్మిసుధ,ఏఈ రామకృష్ణ,అర్చకులు ప్రాణేశాచారి,అరవిందాచారి, నేతలు గోపాల్‌రెడ్డి, రవికుమార్ యాదవ్, రాజశేఖర్‌రెడ్డి, భీంరెడ్డి పాల్గొన్నారు.

## గార్మెంట్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**దేవరకద్ర,డిసెంబరు11 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలో సోమవారం బుచ్చన్నకు సంబంధించిన గార్మెంట్స్ షాపును ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అరవింద్ కుమార్‌రెడ్డి, ఫకీరన్న, రాఘవేందర్‌రెడ్డి, కిషన్‌రావు పాల్గొన్నారు.



## స్పష్టమైన ఓటర్ జాబితాను రూపొందించాలి

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**


వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, వీడియో కాన్ఫరెన్స్‌ను తిలకిస్తున్న కలెక్టర్, అదనపు కలెక్టర్లు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్11 ప్రభాతవార్త:** రానున్న పార్లమెంట్ ఎన్నికలకు ఓటరు జాబితా సవరణ 2024లో భాగంగా జిల్లాలో స్పష్టమైన ఓటరు జాబితాను రూపొందించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. సోమవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి రాష్ట్ర అదనపు ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఆర్డీఓలు, తహసీల్దార్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ 2024లో భాగంగా ఆయా జిల్లాల్లో స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ వివరాలు నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇందుకు గాను ఫారం 6 ద్వారా ధరఖాస్తులు తీసుకోవాలని తెలిపారు. సవరణలు, మార్పుల కొరకు వచ్చిన ధరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, మృతి చెందిన వారి వివరాలు తొలగించేందుకు భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నోటీసులు జారీ చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో బూత్ స్థాయి అధికారులతో ప్రతి ఇంటికి వెళ్లి ధరఖాస్తులు స్వీకరించేలా చర్యలు తీసుకోవాలని, పోలింగ కేంద్రాల ప్రదేశాల మార్పులు, వివాదాలతో కూడిన సమస్యాత్మక కేంద్రాల వివరాలతో నివేదిక అందించాలని తెలిపారు. ఓటరు జాబితా రూపొందించడంపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసి సలహాలు సూచనలు తీసుకోవాలని, 1500 మంది ఓటర్ల సంఖ్య దాటిన చోట నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనల నివేదిక అందించాలని తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొనన జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్,అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, కే.సీతారామారావు, ఆర్డీఓలు వెంకట్‌రెడ్డి, గోపిరామ్, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాసులు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

## పేద ప్రజల అకాంక్షలను నేరవేర్చేందుకు ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకొచ్చాం

**-నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి**


విజయోత్సవ ర్యాలీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్11 ప్రభాతవార్త:** స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానాభివృద్ధి వంటి పేద ప్రజల అకాంక్షలను నేరవేర్చేందుకు ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకొచ్చామని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి మొదటిసారిగా సోమవారం నాగర్‌కర్నూల్ నియోజకవర్గానికి రావడంతో భారీ సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. గిరిజన మహిళలు ప్రత్యేక వేషాధారణలో అంబేద్కర్ చౌరస్తాలో ఆట పాటలతో అలరించారు. ముఖ్యంగా యువత బాణసంచా కాలుస్తూ భారీ గజమాలతో రాజేష్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం బిజినపల్లి, పాలెం, నాగర్‌కర్నూల్‌లో అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్,చాకలి ఐలమ్మ విగ్రహాలకు ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డికి యువ కాంగ్రెస్ సభ్యులు భారీ గజమాలను వేశారు. అనంతరం ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వేచ్ఛాయుత వాతావరణంలో నడుస్తూ నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీ హామీలే పేదలను సంపన్నులను చేస్తాయని చెప్పారు. ఎన్నో కష్టాలను ఎదుర్కొని బయపడి బతికే రోజులు పోయాయన్నారు. కాంగ్రెస్ పార్టీ మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత పథకాలతో పేదల జీవితాలకు వెలుగులు తీసుకొస్తుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ మల్లు రవి, జిల్లా ముస్లిం మైనార్టీ అధ్యక్షులు ఎండీ. హబీబ్, జెడ్పీటీసీలు రోహిణి గోవర్ధన్‌రెడ్డి, సుమిత్ర బాలయ్య, హరిచరణ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సుహాసన్‌రెడ్డి, జమ్ముల సతీష్, కొండ మణెమ్మ, నాగేష్, కోటయ్య, కరుణాకర్‌రెడ్డి, గుండ్లపల్లి హరీశ్వర్‌రెడ్డి, అవంతి, శ్రీపురం నర్సింహ్మారెడ్డి, కౌన్సిలర్లు సునేంద్ర నిజాం, సుల్తాన్, కొత్తపల్లి శ్రీనివాసులు, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.


ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి విజయోత్సవ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు

## పాలకుడిని కాదు..సేవకుడిని

**ఘనంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డికి స్వాగతం**



కాంగ్రెస్ శ్రేణులతో కలిసి బైక్ ర్యాలీలో పాల్గొన్న వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి, డిసెంబర్11, ప్రభాతవార్త:** తను ఎప్పటికీ ప్రజల సేవకుడినేనని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఆయన సోమవారం వనపర్తికి వచ్చిన సందర్భంగా అభిమానులు, కాంగ్రెస్ ఎమ్మెల్యే, మేఘా రెడ్డి బుల్లెట్ నడుపుతూ వనపర్తిలోని వివేకానంద చౌరస్తా, డిపో రోడ్డు, రాజీవ్ గాంధీ చౌరస్తా, ఇంద్ర పార్క్, కమాన్ చౌరస్తా, గాంధీ చౌక్ మీదుగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరితో కలిసి పెద్ద ఎత్తున బైకు ర్యాలీలో పాల్గొన్నారు. పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికిన వనపర్తి నియోజకవర్గం ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే గా గెలిచినా ప్రజల మధ్యనే ఉంటూ సేవ చేస్తానని, తనను గెలిపించినందుకు వనపర్తి ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. వనపర్తి నియోజకవర్గంలో ప్రజల సమస్యలపరిష్కారం, అభివృద్ధి కోసం పని చేస్తానని, కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, కిచ్చారెడ్డి, మాజి ఎంపీపీ, శంకర్ నాయక్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు. చీర్ల చందర్, లక్కాకులసతీష్ కుమార్, శ్రీనివాస్ గౌడ్, బ్రహ్మం, మీడియా ఇంచార్జి. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఘన సన్మానం



మంత్రి జూపల్లి కృష్ణారావును సన్మానిస్తున్న కల్వరాల గ్రామ కాంగ్రెస్ నాయకులు

**వీపనగండ్ల, డిసెంబర్ 11, ప్రభాతవార్త:** వీపనగండ్ల మండలం కల్వరల గ్రామం కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే గెలుపు పొంది మంత్రి పదవి బాధ్యతలు చేపట్టినందుకు కల్వరాల గ్రామ నాయకులు మంత్రి జూపల్లి కృష్ణారావు తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట రాజయ్య, మాజీ ఉప సర్పంచ్ బాల వెంకటయ్య, మాట్లాడుతూ... వీపనగండ్ల మండలం కల్వరాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి 725 భారీ మెజార్టీ వచ్చింది అన్నారు. అలాగే భారీ మెజార్టీతో గెలిచిన జూపల్లి కృష్ణారావుకు కాంగ్రెస్ పార్టీ ఎక్సైజ్ శాఖ, సంస్కృతిక శాఖ, పురావస్తు శాఖ, పర్యాటక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధి పథకంలో ముందుకు నడిపిస్తారని ఈసందర్భంగా వారు అన్నారు. అదేవిధంగా కల్వరాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ తరపున సాధించినందుకు మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ పెంటయ్య, ఒకటో వార్డ్ మెంబర్ మండ్ల సురేష్, కొత్తకోట భాస్కర్, బాలస్వామి, ఆంజనేయులు, ఎండి అఖిల్, వెంకటేష్, స్వాములు, కారం, రాముడు, నరసింహ, వడ్డేమాన్ నరసింహ, దాసరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లకు వచ్చే ప్రతి ఫిర్యాదులను చట్ట ప్రకారం పరిష్కరించాలి: జిల్లా అదనపు ఎస్పీ ఎస్. రవి



**గద్వాల ప్రతినిధి డిసెంబర్ 11 ప్రభాతవార్త :** పోలీస్ స్టేషన్‌లకు వచ్చే ప్రతి ఫిర్యాదును వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా పరిశీలించి చట్ట ప్రకారం పరిష్కరించాలని జిల్లా అదనపు ఎస్పీ ఎన్. రవి పోలీస్ అధికా రులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న గ్రీవెన్స్ డే కార్యక్రమం సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వ హించడం జరిగింది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 13 మంది బాధితుల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన పోలీస్ జిల్లా అదనపు ఎస్పీవారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులో భూ వివాదా లు, కుటుంబ తగాదాలు, చీటింగ్ పై వచ్చిన బాధితుల ఫిర్యాదులను పరిశీలించారు. ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు.

## తెలుగు ఉపాధ్యాయుల సముదాయ సమావేశము

**లింగాల, డిసెంబరు11 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుల సముదాయ సమావేశం నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు శేఖర్ తెలిపారు. సమావేశానికి ఉప్పునుంతల, బల్మూరు, లింగాల మండలాల తెలుగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సమావేశంలో విద్యార్థుల ప్రగతి, పీరియడ్ ప్రణాళికల తయారీ ప్రశ్న పత్రాల తయారీ ప్రదర్శన, చర్చ మొదలగు అంశాలు చేపట్టారు. విద్యార్థుల ఉన్నత, లక్ష్యాల గురించి చర్చించారు.

## జిల్లాలో వివిధ ఉప విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం

**నారాయణపేట ప్రతినిధి, డిసెంబరు 11 ప్రభాతవార్త :** జిల్లా పరిధిలోని వివిధ మండలాల్లో మంగళవారం ఉదయం 8 గం.ల నుండి 11 గం.ల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏడి నందకిశోర్ ఓ ప్రకటనలో తెలిపారు. 132 కెవి మరికల్ అప్పక్‌పల్లి 132 కెవి లైన్ మరమ్మతు కారణంగా విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. మరికల్ అప్పంపల్లి, వెంకటాపురం, అప్పక్‌పల్లి, కొండాపూర్, ధన్వాడ, కోటకొండ, కొల్లంపల్లి, చిన్నజట్రం, సింగారం, పేరపళ్ళ, ఉప విద్యుత్ కేంద్రాల పరిధిలో ఉన్న వివిధ గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదు. వ్యవసాయ రంగానికి చెందిన రైతులు, గృహ వినియోగదారులు, పరిశ్రమల రంగానికి చెందిన యజమానులు ఈ అంతరాయానికి సహకరించాలని ఏడి నందకిశోర్ కోరారు.

## గుండెపోటుతో ఏఎస్సై మృతి

**ఇటిక్యాల, డిసెంబరు 11 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న అడ్డాకుల అయ్యన్న సోమవారం గుండెపోటుతో మృతి చెందినట్లు ఇటిక్యాల ఎస్సై అశోక్‌బాబు తెలిపారు. ఆయన వివరాల మేరకు సోమవారం ఎడమవైపు గుండెనొప్పి రావడంతో కర్నూలు ఆసుపత్రికి తీసుకెళ్లి పరీక్షలు చేయించుకునేందుకు కర్నూలుకు బస్సులో వెళ్లి బస్టాండులో బస్సు దిగగా గుండెపోటు రావడంతో అక్కడే కిందపడి పోయాడని చికిత్స కోసం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారని ఎస్సై తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆసుపత్రికి చేరుకుని ఏఎస్సై మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మృతిచెందిన ఎస్సై అయ్యన్న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్‌లో చక్కటి పటిమతో ప్రజలకు సేవలందించారని పోలీస్ శాఖకు మంచిపేరు తీసుకువచ్చారని ఇలాంటి మంచి ఉద్యోగిని పోలీస్ సిబ్బంది కోల్పోవడం బాధాకరమని వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ఇచ్చి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని ఎస్సై అశోక్‌బాబు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.

# రాజకీయాలు ఎన్నికల వరకే చూడాలి

- కలిసి కట్టుగా కల్వకుర్తి అభివృద్ధికి పాటు పడుదాం!
- అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందలేదు
- ఎన్నికల సమయంలో ఏకపక్షంగా వ్యవహరించారని పోలీస్ అధికారులపై ఎమ్మెల్యే ఫైర్..
- కల్వకుర్తి అభివృద్ధి శూన్యం : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, డిసెంబర్11 ప్రభాతవార్త:** రాజకీయాలు ఎన్నికల వరకు చూడాలని, రాజకీయాలను ప్రక్కన పెట్టి కలిసి కట్టుగా కల్వకుర్తి అభివృద్ధికి పాటు పడుదామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. గత పాలనలో కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధి శూన్యమని ఆయన పేర్కొన్నారు. గత ఎన్నికల్లో లబ్ధి కోసం కేఎల్ఐ సాగునీరు విడుదల చేశారని పేర్కొంటూ నిజంగా రైతులకు సాగుకు అవసరమైన నీటిని విడుదల చేసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. సోమవారం కల్వకుర్తి మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ సామ మనోహర అధ్యక్షతన నిర్వహించారు. సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పలు శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్వకుర్తి అభివృద్ధి ఏమి జరగలేదని, అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాలు సక్రమంగా నిజమైన లబ్ధిదారులకు అందేలా అధికారులు చూడాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల అవసరాలు తీర్చడానికి అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉండాలని, గ్రామాలాభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులు పాత్ర కీలకమని, అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందేలా చర్యలు తీసుకుంటానన్నారు. గ్రామీణ వైద్యులకు రెండు ఏళ్లుగా జీతాలు అందడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని రాగా స్పందించిన ఎమెమ్మెల్యే త్వరలోనే జీతాలు అందేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్నానన్నారు. అధికారులు ప్రజల సంక్షేమం కోసం పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజలకు ఆర్థిక, సామాజిక సాధికారితకు అధికారులు నిరంతరం పనిచేయాలన్నారు. గతంలో ఎలా ఉన్న ఇక మీదుట ప్రజల సంక్షేమం కోసం పనిచేయాలని, లేకుంటే చర్యలు తప్పవని ఆయన అధికారులను హెచ్చరించారు.

**ప్రభుత్వ పథకాలు అర్హులకు అందలేదు:** గతంలో ప్రభుత్వ పథకాల ఎంపికలో నిజమైన లబ్ధిదారులకు తీవ్రమైన అన్యాయం జరిగిందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. దళితబంధు పథకంలో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడ్డ వర్గాలకుదక్కకుండా పార్టీ వర్గీయులకు మాత్రమే సంక్షేమపథకాలు అందడం అన్యాయమని ఆయన పేర్కొన్నారు. గత పాలనలో పారదర్శకత లోపించిన ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**పోలీస్ అధికారులపై ఎమ్మెల్యే ఫైర్ :** మండల సర్వసభ్య సమావేశంలో కల్వకుర్తి పోలీసులపై ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పోలీసుల తీరుపై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఏకపక్షంగా వ్యవహరించారని, అమాయకులపై దాడులు కూడా చేశారని, ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యంలో సరైనవి కావని ఆయన పోలీసులకు హెచ్చరించారు. అధికారులు తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతకు ముందు సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎమ్మెల్యేను ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శులు శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, జెడ్పీటీసీ పోతుగంటి భరత్‌ప్రసాద్, వైస్ ఎంపీపీ కొండూర్ గోవర్ధన్, ఎంపీడీఓఆంజనేయులు, ఎంపీఓ దేవేందర్, ఎంఈఓ బాసు నాయక్, ఎక్సైజ్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, పలు శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ రాజ్యం తెచ్చాం

**పేదల ఆకాంక్షలను నెరవేర్చేది కాంగ్రెస్ : నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్‌రెడ్డి**



ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న కూచుకుల్ల రాజేష్‌రెడ్డి

**బిజినేపల్లి, డిసెంబరు 11 ప్రభాతవార్త:** స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అభివృద్ధి వంట పేదల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ రాజ్యం తెచ్చామని ఎమ్మెల్యే డా. కూచుకుల్ల రాజేష్‌రెడ్డి అన్నారు. నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన డా. కూచుకుల్ల రాజేష్‌రెడ్డి మొట్ట మొదటి సారిగా సోమవారం రావడంతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. గిరిజన మహిళలు ప్రత్యేక వేషధారణలో అంబేద్కర్ చౌరస్తాలో ఆట పాటలతో అలరించారు. అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూల మాలలు వేసి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వేచ్ఛాయుత వాతావరణంలో నడుస్తూ నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ హామీలే పేదలను సంపన్నులను చేస్తాయని చెప్పారు. ఎన్నో కష్టాలు ఎదుర్కొని సోనియాగాంధి తెలంగాణ ఇచ్చిన విషయాన్ని ప్రజలు గమనించాలని, ప్రభుత్వాన్ని చూసి ప్రజలు భయపడి బతికే రోజులు పోయాయన్నారు. కాంగ్రెస్ పార్టీ మహాలక్ష్మి, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత పథకాలతో పేదల జీవితలకు వెలుగులు తీసుకొస్తుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జడ్పీటిసి హరి చరణ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీనాయకులు బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, సుహాసన్‌రెడ్డి, హాబీబ్, కొణిదలరాము, వెంకట్‌స్వామి, తిరుపతయ్య, రామకృష్ణ, అమృతరెడ్డి, అవంతి, మిద్దెరాములు, రవిందర్‌రెడ్డి, నజీర్, డా. తిరుమల్, ఈశ్వర్ పాల్గొన్నారు.

# ఆలయాల్లో ఎమ్మెల్యే యెన్నం ప్రత్యేక పూజలు





ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే యెన్నం


**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్11, ప్రభాతవార్త:** ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తొలిసారి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి చేరకున్న యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా రవీంద్రనగర్‌లోని పోచమ్మ దేవాలయంలో కార్తిక మాసం చివరి సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకుతు ఎమ్మెల్యేలకు వేదఆశీర్వచనాలు అందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేను ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్, కార్యదర్శి బుట్ట వేదవ్రత్, కోశాధికారి ఆనంద్, గౌరవ సలహాదారు కొత్త సత్యం ఎమ్మెల్యేను సన్మానించారు. కుమ్మరివాడ ఆంజనేయస్వామి సన్నిధిలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాసులు, సత్యం, లక్ష్మయ్య, సత్యం, శ్రీరాములు, వెంకటాచారి ఎమ్మెల్యేను సన్మానించారు. అదేవిధంగా భౌసార క్షత్రియ సమాజం ఆధ్వర్యంలో కార్తీక మాసం చివరి సోమ వారం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని అంబాభవాని మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయాన్నిఅన్నివిధాలా అభివృద్ధి చేసుకుందామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో అంబాభ వానీ ఆలయంట్రస్టీ లక్ష్మీనారాయణ, రామచందరరావు, సుమిత్రా, నీరజ, రాఘవేంద్రరాజు, ఎన్‌పీ వెంకటేశం, వసంత, విశ్వనాథ్, బాండేకర్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ఐఎంఏ సభ్యులు

**ఐఎంఏ సభ్యుల సన్మానం:** ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డిని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేగా గెలుపొందిన యెన్నంకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు జె రామ్మోహన్, చైతన్యరెడ్డి, అనిల్, దిలీప్ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపై ప్రజావేదిక



బిజినేపల్లిలో ఆయా గ్రామాల్లో చేసిన తనిఖీ వివరాలను తెలుపుతున్న సామాజిక తనిఖీ బృందాల సభ్యులు

**బిజినేపల్లి, డిసెంబరు 11 ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహించిన ఉపాధి హామీ పనులపై ప్రజావేదిక సోమవారం ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. పదిరోజుల పాటు 12 సామాజిక తనిఖీ బృందాలు ఎన్ఆర్ఈజిఎస్ పనుల వివరాలను గ్రామ సభల ద్వారా చేసిన తనిఖీ వివరాలను ప్రజా వేదికలో అధికారులకు సామాజిక తనిఖీ కార్యకర్తలు వివరించారు. మండలంలోని 35 గ్రామ పంచాయతీల పరిధిలో 13వ సామాజిక తనిఖీ ప్రజా వేదిక ద్వారా జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 1 ఏప్రిల్ 2022 నుంచి 31 మార్చి 2023 వరకు రూ 2,84,20,989 కోట్ల నిధులను ఖర్చు చేసినట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు. మొత్తం ఖర్చులో కూలీలకు రూ. 2,67,57,063 కోట్ల వేతనాలుగా, సామాగ్రి కొనుగోలుకు రూ. 16,63,926 లక్షలు ఖర్చు చేసినట్లుగా వివరాలను సేకరించినట్లు ఉన్నతాధికారులకు వివరించారు. కొన్ని గ్రామ పంచాయతీల్లో నిర్వహించిన తనిఖీల్లో చెల్లించిన బిల్లులకు, చేసిన పనులకు సారూప్యత లేదని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం అడిషనల్ డిఆర్‌డిఓ రాజేశ్వరి మాట్లాడుతూ పనుల వివరాల్లో లోపాలు ఉన్నట్లుగా గుర్తించిన సంబంధిత శాఖ అధికారులు పూర్తి సమాచారం ఇవ్వడంతోపాటు వివరణ ఇవ్వాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్, ఎంపిడిఓ కృష్ణయ్య, అంబుడ్స్‌మెన్ అధికారి జంగయ్య, ఎన్ఆర్సీ కొండల్, డిఆర్పీలు దశరథం, శ్రీను, తిరుపతయ్య, జైహింద్, విఆర్పీలు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

**ఉండవెల్లి, డిసెంబరు 11 ప్రభాతవార్త:** సోమవారం మండల కేంద్రంలో డా. బిఆర్ అంబేద్కర్ చాకలి ఐలమ్మకు పూలమాల వేసి అనసూయమ్మ కాలనీ, ఎస్సీ వీధిలో రూ.6 లక్షలు, సిసి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే విజయుడు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మన్ గజేందర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, ఎంపిటిసిలు సుంకన్న, రాజశేఖర్, వైస్ సర్పంచ్ మక్బులు, మాజీ జోగులాంబ ఆలయ ఛైర్మన్ రవిప్రకాష్‌గౌడ్, వడ్డెమాను సుధాకర్‌రెడ్డి, లోకేశ్వర్‌రెడ్డి, వైస్ ఎంపిపి దేవన్న పాల్గొన్నారు.



## అయ్యప్పస్వామి మహాపడి పూజలో అలంపూర్ ఎమ్మెల్యే



**ఇటిక్యాల, డిసెంబరు 11 ప్రభాతవార్త:** మండల పరిధిలోని జింకలపల్లి గ్రామానికి చెందిన సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాముల వారి కోసం ఆయన నివాసం దగ్గర సోమవారం ఏర్పాటు చేసిన మహా పడిపూజలో పద్ధతిగా అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వాముల మహా పడిపూజలో ఎమ్మెల్యే విజయుడు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములకు అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వీరి వెంట జడ్పీటిసి హనుమంత్‌రెడ్డి, సింగిల్‌విండో ఛైర్మన్‌రంగారెడ్డి, అలంపూర్ మార్కెట్‌యార్డుమాజీ ఛైర్మన్ రామ్‌దేవ్‌రెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, సర్పంచ్ ఈదన్న, నల్లారెడ్డి, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ముఖ్యమంత్రిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఆల

**దేవరకద్ర, డిసెంబరు11 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావును సోమవారం దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా కెసిఆర్‌తో మాజీ ఎమ్మెల్యే ఆల మాట్లాడారు. తమ ఆరోగ్యం బాగానే ఉందని మీరంతా ధైర్యంగా ఉండాలని కెసిఆర్ తెలిపినట్లు ఎమ్మెల్యే ఆల తెలిపారు. అలాగే వైద్యులనడిగి కెసిఆర్ ఆరోగ్య పరిస్థితిని మాజీ ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.

## ఎమ్మెల్సీ చల్లా, ఎమ్మెల్యే విజయుడును కలిసిన అధికారులు, ప్రతినిధులు, పార్టీ శ్రేణులు





**ఇటిక్యాల, డిసెంబరు 11 ప్రభాతవార్త:** ఉమ్మడి మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడును సోమవారం కర్నూలులోని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి నివాసంలో అలంపూర్ నియో జకవర్గానికి చెందిన వ్యవసాయశాఖ అధికారులు మర్యాద పూర్వకంగా కలి శారు. గతనెల 30వ తేదీన సాధారణ ఎన్నికలు జరగగా డిసెంబర్ మూడో తేదీన జరిగిన ఎన్నికల కౌంటింగ్‌లో టిఆర్ఎస్ పార్టీ నుండి అలంపూర్ ఎమ్మెల్యేగా విజయుడు భారీ మెజార్టీతో గెలుపొందిన విషయం తెలిసిందే. అందులో భాగంగా సోమవారం ఎమ్మెల్సీ చల్లావెంకటరామిరెడ్డిని, అలం పూర్ ఎమ్మెల్యే విజయుడును పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక అభినందనలు తెలిపారు. పార్టీ శ్రేణులు పెద్దసంఖ్యలో నియోజకవర్గంలోని ఆయా గ్రామాల నుండి తరలిస్తుండడంతో ఎమ్మెల్సీ చల్లా నివాసంకార్యకర్తలతో సందడిగా నెలకొంది.

## పెన్సిల్ ఆర్ట్‌తో వేసిన ఎమ్మెల్యే చిత్రపటాన్ని ఎమ్మెల్యేకు బహుకరణ



ఎమ్మెల్యేకు పెన్సిల్ ఆర్ట్‌తో వేసిన చిత్రపటాన్ని బహుకరిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, డిసెంబర్ 11 ప్రభాతవార్త:** కల్వకుర్తి ఎమ్మెల్యేగా గెలుపొంది మొదటి సారి కల్వకుర్తి ప్రాంతానికి విచ్చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని ఎల్లికట్ట సర్పంచ్ జాజాల రమాదేవీ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి స్వర్ణలత రాకేష్‌లు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి పెన్సిల్ ఆర్ట్‌తో వేసిన ఎమ్మెల్యే చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో పెన్సిల్ ఆర్టిస్ట్ నందకిశోర్, కుర్మిద్ద మాజీ సర్పంచ్ దామోదర్‌గౌడ్, రాచూర్ వార్డు సభ్యులు పడకంటివెంకటేష్, ఎంపీడీఓ, ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## రేవంత్‌మిత్ర మండలి అధ్యక్షులును కలిసిన మార్చాల కాంగ్రెస్ యువ నాయకులు



**కల్వకుర్తిరూరల్, డిసెంబర్11 ప్రభాతవార్త:** రేవంత్ మిత్ర మండలి ఆసీఫ్ అలీ ఖాన్‌ను మార్చాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు మొహమ్మద్ ఫకృద్ధిన్ సోమవారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. కల్వకుర్తి ప్రాంత వాసి రేవంత్‌రెడ్డి సీఎం కావడం ఎంతో అభినందనీయమని, రేవంత్‌రెడ్డికి అత్యంత సన్నితమైన ఆసీఫ్‌అలీకి కాంగ్రెస్ పార్టీ యొక్క మూడు రంగుల జెండాపై సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ అగ్రనేతల ఫోటోలు, అసీఫ్ అలీ ఫోటో చిత్రీకరించి బహుమతిగా అందించారు.

## నేడు ఎమ్మెల్యే జిఎంఆర్ పాదయాత్ర

**చిన్నచింతకుంట, డిసెంబరు11 ప్రభాతవార్త :** దేవరకద్ర ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన జి. మధుసూదన్‌రెడ్డి మంగళవారం తన స్వగ్రామమైన దమగ్నపూర్ గ్రామం నుంచి పల్లె జనుల ఆరాధ్య దైవం, పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి దేవస్థానం వరకు పాదయాత్ర చేపడుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. తన సొంత గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులను నడుమ పాదయాత్రగా శ్రీ కురుమూర్తి దేవస్థానానికి చేరుకొని స్వామివారికి మొక్కులు చెల్లిస్తారని తెలిపారు. ఈ పాదయాత్రకు నియోజకవర్గం నుంచి పార్టీ నేతలు అధిక సంఖ్యలో హాజరుకావాలని నాయకులు తెలిపారు.

## ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డికి ఘనస్వాగతం



**బిజినేపల్లి, డిసెంబరు11 ప్రభాతవార్త:** శాసనసభ ఎన్నికల అనంతరం గెలు పొందిన ఎమ్మెల్యే డా. కూచుకుల్ల రాజేష్‌రెడ్డి సోమవారం మొట్ట మొదటి సారిగా మండల కేంద్రానికి రావడంతో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. పాలెం అంబేద్కర్ చౌరస్తాలో టపాకాయలుపేల్చి స్వీట్లు పంచిపె ట్టారు. డాక్టర్ రాజేష్‌రెడ్డిని గజ మాలతో సత్కరించారు. ఆయా గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు, గిరిజన నాయకులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. కార్యక్రమంలో చిక్కొండ్ర రాములు, జయకృష్ణ, గోవిందు, శేఖర్, దుగ్యాని వెంకటయ్య పాల్గొన్నారు.